# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 14 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 14, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 8




పాలలో వెన్నశాతాన్ని పరిశీలిస్తున్న సిబ్బంది

## స్వచ్ఛతకు మారుపేరు

# విజయ డెయిరీ

‘తెల్లనివన్నీ పాలు కాదు’ అన్నట్లే మనం మార్కెట్లలో కొనే పాలన్నీ స్వచ్ఛమైన పాలు కావు.. పాలు ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు వీలుగా డెయిరీ నిర్వాహకులు రసాయనాలు కలుపుతారనేది జగమెరిగిన సత్యం.. కానీ విజయ డెయిరీ నుంచి బహిరంగ మార్కెట్‌లోకి వచ్చే పాలు స్వచ్ఛమైనవి. శాస్త్రీయంగా ఈ విషయం నిరూపితమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ డెయిరీలు ప్రైవేటు డెయిరీలకూ ఆదర్శం. ఇదే కోవలో భద్రాద్రి జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి డెయిరీ ఇంతింతై వటుడింతై.. అన్నట్లు ఎదుగుతున్నది.. పాడి పరిశ్రమకు వెన్నుదన్నుగా నిలుస్తున్నది.. పాడిరైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తున్నది. 2019 వరకు 193 మంది పాడి రైతులకు రాయితీపై గేదెలు, ఆవులు అందించింది. ప్రైవేటు డెయిరీలకు దీటుగా మార్కెట్‌లో నిలదొక్కుకునేందుకు సరికొత్త పథకాలకు శ్రీకారం చుట్టింది. విజయ డెయిరీ ప్రస్థానంపై ‘నమస్తే’ ప్రత్యేక కథనం.

*- భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ)*

- భద్రాద్రి జిల్లాలో 60 పాల సేకరణ కేంద్రాలు
- కొత్తగూడెం, ఇల్లెందు డివిజన్లలోనే ఎక్కువ
- ప్రతిరోజు 3 వేల లీటర్ల మిల్క్ సేకరణ
- 10 వేల మంది పాడి రైతులకు లబ్ధి
- వారిని ప్రోత్సహించేందుకు పథకాలు అమలు




-మధ్య పేజీలో..



మాట్లాడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

## భద్రాచలం

# సమగ్రాభివృద్ధే ధ్యేయం

- నా గెలుపు కోసం కృషి చేసిన వారికి కృతజ్ఞతలు
- కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటా
- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు
- పట్టణంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో సమావేశం

-మధ్య పేజీలో..

# వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు శ్రీకారం

రామయ్యస్వామి సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతుడై భద్రగిరిలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు కొలువుదీరాడు.. తొలిరోజు బుధవారం భక్తులకు మత్స్యావతారంలో దర్శనమిచ్చాడు. ఉదయం ప్రాకార మండపంలో అర్చకులు నిత్య కల్యాణమూర్తులు, ఉత్సవమూర్తులకు అభిషేకం, తిరుమంజనం చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులను బేడా మండపంలోకి తీసుకొచ్చి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. స్థానాచార్యులు కేఈ స్థలశాయి నేతృత్వంలో వేదపండితులు నాళాయిర దివ్య ప్రబంధంలోని 200 పాశురాలను పఠించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో ఎల్.రమాదేవి పర్యవేక్షించారు. కాగా గురువారం రామయ్య కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. – భద్రాచలం, డిసెంబర్ 13

- భక్తులతో కళకళలాడుతున్న భద్రగిరి
- తొలిరోజు మత్స్యావతారంలో దర్శనమిచ్చిన రామయ్య
- నేడు కూర్మావతారంలో స్వామివారి దర్శనం

-మధ్య పేజీలో..



రామయ్యను పల్లకిలో తీసుకువస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

## మాతా, శిశువుల ఆరోగ్యంపై..

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మరణాలు జరిగితే కఠిన చర్యలు
- ప్రసవానికి వచ్చిన గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు
- వైద్యాధికారుల సమీక్షలో భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక



సమీక్షలో మాట్లాడుతున్న భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల

8వ పేజీలో